సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
గురువారం, మే 09, 2024
డిజిటల్



- హైదరాబాద్ నుంచి పరిశ్రమలు వెళ్లిపోయే..
- ఐటీ ఇండస్ట్రీ దెబ్బతినే పరిస్థితి నెలకొంది
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి కేవలం
- ఉచిత బస్సు పథకం మాత్రమే నెరవేర్చారు.
- మల్లన్నసాగర్ నుంచి నీళ్లు వస్తే నర్సాపూర్ బంగారు తునక అవుతుందన్న మాజీ సీఎం

2 లో

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

# ఐదు నెల్లలో రాష్ట్రం ఆగమైంది



## అధికార మార్పిడి అవసరమే

ప్రజా సంఘాల జేపీసీ రాష్ట్ర చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట నారాయణ

3 లో



## సెక్రటరీని సస్పెండ్ చేయాలి

2 లో

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరంటూ ఇందిరమ్మ కాలనీవాసులు



## బాధితులకు పరామర్శ

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** బాచుపల్లిలో నిన్న రాత్రి కుండపోతు వర్షం పడడంతో ఒక్కసారిగా గోడ గులి కార్మికులు ఏడుగురు మృతిచెందగ, మరో నలుగురికి గాయాలు కాగా దగ్గరలో ఉన్న బాచుపల్లి మమతా హాస్పిటల్‌కి అక్కడ ఉన్న స్థానికులు వెంటనే మమత హాస్పిటల్‌కి తరలించడం జరిగింది. గాయాలైన భవన కార్మికులను బుధవారం బీఆర్టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ మమత హాస్పిటల్ కి వెళ్లి అక్కడ గాయాలైన వారిని పరామర్శించి మీకు ఎలాంటి ఇబ్బంది ఉన్న మీకు నేను అండగా ఉంటానని, మీకు ఏం కాద అనీ గాయాలైన భవన నిర్మాణ కార్మికులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ పాల్గొన్నారు.



## రోగి పట్ల సిబ్బంది నిర్లక్ష్యం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన రోగి పట్ల ప్రభుత్వాసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం సమాధానం చెబుతూ 'సిబ్బంది లేరు సాయంత్రం రండి' అని సమాధానం చెప్పడంతో రోగి నిరాశకు గురయ్యారు. స్థానిక పాత్రికేయులు ఆసుపత్రిని సందర్శించగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు కలుగజేసుకొని రోగికి చికిత్స చేయించి మందులు ఇప్పించి పంపడం జరిగిందని రోగి బంధువులు తెలిపారు.




## జోరుగా బీజేపీ ప్రచారం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** బాన్సువాడనియోజకవర్గంలోని కోటగిరి మండలం ఎత్తోండ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల లక్ష్మీనారాయణ ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పనులను వివరిస్తూ.. ఎన్నికల్లో పార్టీ చేపట్టబోయే పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. ప్రచారంలో కోటగిరి మండల బీజేపీ అధ్యక్షుడు వేముల నవీన్, యువ మోర్చా అధ్యక్షుడు జగదీష్, కమలాకర్, శంకర్, శ్యాంసుందర్, నాగేష్, చంద్రశేఖర్, సాయికుమార్, విలాస్ గణేష్, మహిళా అధ్యక్షురాలు మేతరి మల్లమ్మ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐదు నెల్లలో రాష్ట్రం ఆగమైంది

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**





**తెలంగాణ ప్రభ, (నర్సాపూర్) :** కరెంట్ కోతల వల్ల హైదరాబాద్ నగరంలో పరిశ్రమలు వెళ్లిపోయే పరిస్థితి, ఐటీ ఇండస్ట్రీ దెబ్బతినే పరిస్థితి నెలకొందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర బుధవారం మెదక్ పార్లమెంట్ పరిధిలోని నర్సాపూర్ చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో రాష్ట్రం ఆగమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అందర్నీ వంచించిందన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమే నెరవేర్చిందన్నారు. రైతుబంధు అందరికీ పడలేదన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ జరగలేదన్నారు. వరికి బోనస్ బోగస్ అయిందని విమర్శించారు. కరెంట్ కోతల వల్ల హైదరాబాద్ నగరంలో పరిశ్రమలు వెళ్లిపోయే పరిస్థితి, ఐటీ ఇండస్ట్రీ దెబ్బతినే పరిస్థితి నెలకొందన్నారు. నర్సాపూర్ ప్రాంతానికి మంచి నీళ్లు రావాలని కోమటిబండ నుంచి ప్రత్యేక లైన్ వేయించాన న్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నర్సాపూర్ లింక్ అయి లక్షా యాభై వేల ఎకరాలకు నీరు రావాలని శంకరంపేట వద్ద కాల్వలు కూడా తవ్వుతున్నారని తెలిపారు. మల్లన్నసాగర్ నుంచి నీళ్లు రావడం ప్రారంభమైతే నర్సాపూర్ బంగారు తునక అవుతుందన్నారు. కాంగ్రెస్ ఈ అభివృద్ధి చేస్తుందనే నమ్మకం తనకు లేదని, ఆ కాల్వ పూర్తై మల్లన్నసాగర్ నుంచి నీళ్లు రావాలంటే ఎంపీగా వెంకట్రామిరెడ్డి గెలవాలన్నారు. మనందరం కలిసి యుద్ధం చేస్తే తప్ప ప్రభుత్వానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశ్యం లేదన్నారు. రైతు బంధు వ్యవసాయం చేసిన వారికే, పొలం దున్నినవాళ్లకే ఇస్తారట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సాపూర్‌ను కేసీఆర్ ఎన్ని రకాలుగా అభివృద్ధి చేశారో అందరికీ తెలుసునన్నారు. ఈ ప్రభుత్వం ప్రతి దానికి ఏదో కొండి పెడుతోందని... తొండి పెడుతోందని విమర్శించారు. లేనిపోని హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే సమయము ఆసన్నమైందన్నారు. 13వ తారీకు జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు, నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, నాయకులు సత్యంగౌడ్, చంద్రగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెక్రటరీని సస్పెండ్ చేయాలి

**విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరంటూ ఇందిరమ్మ కాలనీవాసులు**







**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ సెక్రటరీని సస్పెండ్ చేయాలని ఇందిరమ్మ కాలనీవాసులు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరమ్మ కాలనీవాసులు స్థానికంగా ఉన్నటువంటి సమస్యల గురించి గ్రామపంచాయతీకి వెళ్లి సెక్రెటరీ ఎండి.సలీంను ప్రశ్నించగా కాలనీవాసులను బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. స్వార్థ ప్రయోజనాల కోసం కాలనీవాసులను నానా ఇబ్బందులకు గురి చేస్తూ తన ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నాడని కాలనీవాసులు వాపోయారు. నీటి సరఫరా, పారిశుధ్య పనులు చేయించడం లేదన్నారు.విధులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న సెక్రెటరిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులైన ఎల్లే సుజాత, రూప, స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# కేంద్రంలో అధికార మార్పిడి అవసరమే

## ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ

**తెలంగాణ ప్రభ, (హుజురాబాద్) :** కేంద్రంలో ఆర్థిక, సామాజిక విధానాలు తిరోగమన దిశలో పాలిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం హుజురాబాద్ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో 'ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం, సామాజిక న్యాయం సాధించుకుందాం, కేంద్రంలో మార్పు కోసం ఓటేద్దాం' అనే కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల శాసనసభ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన మాదిరిగా కేంద్రంలో ఆర్థిక, సామాజిక విధానాలు తిరోగమన దిశలో పాలిస్తున్న మోడీ ప్రభుత్వంను గద్దెదించే రోజులు దగ్గరపడ్డాయని, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదం అటుకెక్కించి సబ్ కా భక్వాస్ అన్న రీతిలో జిఎస్టి పేరుతో పేద ప్రజలను నయవంచన చేసి కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టిందని ఆచార్య కూరపాటి ఆవేదన వ్యక్తం చేశారు.

దేశంలో 8 లక్షల పేద రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ వ్యవసాయాన్ని సంక్షోభం నుండి కాపాడలేకపోయారని, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల



ప్రకారం రైతులకు గిట్టుబాటు ధరలను ఇవ్వలేకపోయారని ప్రొఫెసర్ వెంకట్ నారాయణ ఆందోళన చెందారు.కేంద్రలోని మోడీ పాలనలో రైతు, వ్యతిరేక, ఆర్థిక విధానాలలో తల్లడిల్లిన ప్రజలు కేంద్రంలో మార్పు దిశగా ఓట్లు వేయాలని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ సమావేశంలో పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ సంగని మల్లేశ్వర్, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లానీ శ్రీనివాస్, కేయూ విద్యార్థి జేఏసీ నాయకులు డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివారెడ్డి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మల్కాజిగిరి కాంగ్రెస్ ఇంచార్జ్ కరూర్ కాంగ్రెస్ ఎంపీ జ్యోతి మని, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బూత్ లెవెల్ సమీక్షలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్న శివారెడ్డి. ఈ సం ద ర్భంగా ఆమె మాట్లాడుతూ మల్కాజ్గిరి అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి కి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను పార్టీ గుండెల్లో పెట్టుకుంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్నారెడ్డి, కూన మహాలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి పసుల వెంకటి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వినయ్‌కుమార్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి బాలపోచయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్, ఎంపీటీసీ కర్వేద స్వప్న, కర్ణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కూనబోయిన బాలరాజు, అమారేందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు సురేందర్, ఎస్ సీ సెల్ అధ్యక్షులు రాజేశం,లింగం, మామిడి రాజు, ఒగ్గు మధు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రోజు సంతోష్, పాక్స్ డైరెక్టర్ ఎల్లారెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.




### ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ..


**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** మండల కేంద్రంలో గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గంట కార్తీక్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినోత్సవాన్ని మండల గౌడ సోదరులు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కోల నారాయణ గౌడ్, కధిరే అంజా గౌడ్, పందిర్ల లింగ గౌడ్, పొన్నం బాలకిషన్ గౌడ్, మర్తనపేట లక్ష్మణ గౌడ్,బుచ్చయ్య గౌడ్, గంట వెంకటేశ్ గౌడ్, నిమ్మల వేణు గౌడ్ ,పంధీర్ల శ్రీనివాస్ ,స్వామి గౌడ్, బూచిలింగి సంతోష్ గౌడ్, కథిరే కిషన్, పొన్నం రాములు, కాధిరే చంద్రయ్య గౌడ్. సద్ది లక్ష్మ రెడ్డి, దొమ్మటి నర్సయ్య, చెన్ని బాబు, ఎడ్ల రాజు కుమార్ పాల్గొన్నారు.



### తంగళ్ళపల్లి మండల కేంద్రంలో..

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** మండల కేంద్రంలోని తాడూరు చౌరస్తాలో యువజన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ చుక్క రాజశేఖర్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్(టోనీ),జిల్లా ప్రధాన కార్యదర్శులు వైద్య శివప్రసాద్, లింగాల భూపతి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు మోర రాజు, సీనియర్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి,రాపెల్లి ఆనందం, తదితరులు పాల్గొన్నారు.





# కోటగిరిలో కాంగ్రెస్ ప్రచారం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** మండల కేంద్రంలోని పలు బూత్ కేంద్రాలలో బూత్ కన్వీనర్లు జిల్లా మైనార్టీ నాయకుకుని ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చేపట్టబోయే పథకాలపై ప్రచారం నిర్వహించారు.చేతు గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట ర్లకు కోరారు. ఎన్నికల్లో చేపట్టబోయే పథకాలపై అవగాహన కల్పిస్తూ మేనిఫెస్టో వివరాలను చదివి వినిపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నం దున బడుగు బలహీన వర్గాలకు మైనార్టీ వర్గానికి న్యాయం చేకూర్తుందని మైనార్టీ జిల్లా నాయకులు తెలిపారు. రైతులకు ఆగస్టు నెల 15 తేదీ లోపు రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయ డం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కార్యదర్శి వహీద్ హుస్సేన్ వాజీద్ జుబేర్ ఖాన్ ఆసిఫ్ అబ్దుల్లా నజీర్ పాల్గొన్నారు.



# సునీతారెడ్డిని గెలిపించాలి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సన్నాహక సమావేశం బుధవారం గాజుల రామారంలోని సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, ఏఐసిసి అబ్జర్వర్, తమిళనాడు ఎంపీ అన్నామలై జ్యోతి మణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి, టిపిపిసి కోఆర్డినేటర్ కొండ్రు శోభారాణి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త పనిచేయాలని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి లక్ష మెజారిటీ ఇచ్చి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి లు జోత్స్న శివారెడ్డి, సౌంరి రెడ్డి పున్నారెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మా రెడ్డి, సీనియర్ నేతలు బొడ్డు వెంకటేశ్వర్ రావ్, దమ్మని శ్రవణ్ కుమార్, గుంజ శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, జహంగీర్ భాయ్, బొబ్బ రంగా రావ్, దుర్గా రావ్, చాంద్ పాషా, సంజీవ రెడ్డి, రషీద్ బేగ్, డివిజన్ అధ్యక్షులు, ఇంచార్జులు, జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిదులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.